బాధ్యతలు ఎవరికైనా ఉన్నాయా? బ్రహ్మాబాబా ఎప్పుడూ నేను చాలా బిజీ (హడావడి)గా ఉన్నాను అని అనలేదు. కానీ పిల్లలముందు ఉదాహరణ అయ్యారు. ఇప్పుడు సమయప్రమాణంగా ఈ అభ్యాసం అవసరం. సేవాసాధనాలు ఉన్నప్పటికీ కూడా శాంతిశక్తి యొక్క సేవ అవసరం ఎందుకంటే శాంతిశక్తి అనుభూతి చేయించే శక్తి. వాక్కు శక్తి యొక్క బాణం బుద్ధి వరకు వెళ్తుంది మరియు అనుభూతి యొక్క బాణం మనస్సు వరకు వెళ్తుంది. ఇప్పుడు సమయప్రమాణంగా ఒక సెకనులో అనుభూతి చేయించండి అనే పిలుపు వినపడుతుంది. వినటం మరియు వినిపించటంతో అలసిపోయారు. శాంతిశక్తి యొక్క సాధనాల ద్వారా దృష్టి ద్వారా అద్భుతం చేయగలరు. శుభసంకల్పం ద్వారా ఆత్మల వ్యర్ధసంకల్పాలని సమాప్తి చేయగలరు. శుభభావన ద్వారా బాబాపై స్నేహ భావనను ఉత్పన్నం చేయగలరు. ఆ ఆత్మలను శాంతిశక్తి ద్వారా సంతుష్టం చేస్తారు అప్పుడు చైతన్య శాంతిదేవ్ ఆత్మలైన మీ ముందుకి వచ్చి శాంతిదేవ్, శాంతిదేవ్! అంటూ మహిమ చేస్తారు మరియు ఇదే అంతిమ సంస్కారంగా తీసుకువెళ్ళిన కారణంగా ద్వాపరయుగంలో భక్తి ఆత్మలుగా అయ్యి మీ జడచిత్రాల ముందు ఈ మహిమ చేస్తారు. ట్రాఫిక్ కంట్రోల్ యొక్క గొప్పతనం ఎంత ఉన్నతమైనది మరియు ఇది ఎంత అవసరం అనే దాని గురించి తర్వాత చెప్తాను కానీ శాంతిశక్తి యొక్క గొప్పతనాన్ని స్వయం తెలుసుకోండి మరియు సేవలో ఉపయోగించండి.

**నలువైపుల ఉన్న శాంతిదేవ్ శ్రేష్ఠాత్మలకు, నలువైపుల ఉన్న అంతర్ముఖి మహానాత్మలకు, సదా ఏకాంతవాసి అయ్యి కర్మలోకి వచ్చే కర్మయోగి శ్రేష్ఠాత్మలకు, సదా శాంతిశక్తిని ప్రయోగించే శ్రేష్ఠయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సహాయసాగరుని నుండి కోటానుకోట్ల సహాయం తీసుకునే విధి....22-11-87

**నిర్బలంగా ఉన్నవారిని శక్తివంతులుగా తయారుచేసే, సహాయసాగరుడైన బాప్‌దాదా తన యొక్క ధైర్యవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క ధైర్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. ఆది నుండి ఇప్పటివరకు ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ ధైర్యం ఆధారంగా బాప్‌దాదా యొక్క సహాయానికి పాత్రులుగా అవుతుంది మరియు “ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు” అనే వరదానాన్ని అనుసరించి పురుషార్ధంలో నెంబర్‌వారీగా ముందుకి వెళ్తున్నారు. పిల్లల ఒక అడుగు యొక్క ధైర్యం మరియు బాబా యొక్క కోటానుకోట్ల అడుగుల యొక్క సహాయం ప్రతి బిడ్డకి లభిస్తుంది. ఎందుకంటే ఇది బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ అనండి లేదా వారసత్వం అనండి పిల్లలందరికీ లభిస్తుంది మరియు ఈ శ్రేష్ట మైన సహజప్రాప్తి కారణంగానే 63 జన్మల నుండి నిర్బలంగా ఉన్న ఆత్మలు శక్తివంతులుగా అయ్యి ముందుకి వెళ్తున్నారు. బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే మొదట ఏవిషయంలో ధైర్యం చేసారు? మొదటి ధైర్యం - అసంభవాన్ని సంభవం చేసి చూపించారు, పవిత్రత యొక్క విశేషతను ధారణ చేసారు. మేము పవిత్రంగా అవ్వవలసిందే అని ధైర్యంతో దృఢసంకల్పం చేసారు మరియు మీరు ఆదిలో మరియు అనాదిగా పవిత్రంగా ఉండేవారు,

Created by Universal Document Converter

అనేక సార్లు పవిత్రంగా అయ్యారు మరియు అవుతూ ఉంటారు అని చెప్పి బాబా కోటానుకోట్ల సహాయాన్ని ఇచ్చారు. ఇదేమీ క్రొత్త విషం కాదు. అనేకసార్లు తయారుచేసుకున్న శ్రేష్టస్థితిని ఇప్పుడు మరలా పునరావృత్తం చేస్తున్నారు. ఇప్పుడు కూడా పవిత్రాత్మలైన మీ భక్తులు మీ జడచిత్రాల ముందు పవిత్రతా యొక్క శక్తి అడుగుతున్నారు మరియు మీ పవిత్రత యొక్క పాటలు పాడుతున్నారు వెనువెంట మీ పవిత్రతకి గుర్తుగా - ప్రతి ఒక్క పూజ్యాత్మ తలపై లైట్‌కిరీటం. (ప్రకాశకిరీటం) ఉంటుంది. ఈ విధమైన స్మృతి ద్వారా సమర్ధంగా అయ్యారు అంటే బాబా యొక్క సహాయం ద్వారా నిర్బలంగా ఉన్నవారు శక్తివంతులుగా అయ్యారు ఎంత శక్తివంతంగా అయ్యారంటే మేము విశ్వాన్ని పావనం చేసి చూపిస్తాము అని విశ్వానికి కూడా ప్రతిజ్ఞ చేస్తున్నారు. నిర్బలంగా ఉన్నవారు ఎంత శక్తివంతులుగా అయ్యారంటే - ద్వారపయుగం నుండి ప్రసిద్ధి చెందిన ఋషులు, మునులు, మహానాత్మలు ఏ విషయాన్ని అయితే ఖండిస్తున్నారో అంటే ప్రవృతిలో (కుటుంబంలో) ఉంటూ పవిత్రంగా ఉండటం అసంభవం మరియు ఇప్పుడు సమయానుసారంగా వారు స్వయం ధారణ చేయటం కూడా కఠినంగా భావిస్తున్నారు, కానీ మీరువారి ముందు సహజరూపంలో వర్ణన చేస్తున్నారు - ఇది ఆత్మ యొక్క ఆది, అనాది నిజస్వరూపం, దీనిలో కష్టం ఏమిటి? అని. దీనినే ధైర్యంతో ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు అంటారు. అసంభవం సహజంగా అనుభవం అయ్యింది మరియు అవుతుంది కూడా. వారు ఎంత అసంభవం అంటారో అంత మీరు అతి సహజం అంటున్నారు! కనుక బాబా జ్ఞానశక్తి యొక్క సహాయం మరియు స్మృతి ద్వారా ఆత్మ యొక్క పావనస్థితి యొక్క అనుభూతి శక్తి యొక్క సహాయం ద్వారా పరివర్తన చేసారు.ఇదే మొదటి అడుగు ధైర్యానికి బాబా చేసే కోటానుకోట్ల సహాయం.

అదేవిధంగా మాయాజీత్ (మాయని జయించేవారిగా) గా అవ్వడానికి, మాయ ఆది నుండి ఇప్పటి వరకు రకరకాల రూపాల ద్వారా యుద్ధం చేయడానికి వస్తుంది. అప్పుడప్పుడు రాయల్ రూపంలో వస్తుంది, అప్పుడప్పుడు ప్రత్యక్షరూపంలో వస్తుంది, అప్పుడప్పుడు గుప్తరూపంలో వస్తుంది మరియు అప్పుడప్పుడు కృత్రిమమైన ఈశ్వరీయరూపంలో కూడా వస్తుంది. 63 జన్మల నుంచి మాయకి తోడుగా ఉన్నారు కనుక అటువంటి పక్కా సహయోగులని వదలటం కష్టమనిపిస్తుంది. కానీ రకరకాల రూపాల ద్వారా యుద్ధం చేయటం వలన మాయ కూడా బలహీనం అయిపోయింది మరియు మీరు గట్టిగా ఉన్నారు. మాయ ఎంతగా యుద్ధం చేసినా కానీ ధైర్యం ఉన్న పిల్లలు , బాబా యొక్క కోటానుకోట్ల సహాయానికి పాత్రులైన పిల్లలు సహాయం కారణంగా మాయతో కూడా ప్రతిజ్ఞ చేస్తారు - నీ పని రావటం మరియు మా పని విజయం పొందటం. మాయా యుద్ధాన్ని ఆటగా భావిస్తారు. మాయ యొక్క సింహరూపాన్ని కూడా చీమగా అనుభవం చేసుకుంటారు ఎందుకంటే ఇప్పుడు ఈ మాయారాజ్యం సమాప్తి కానున్నది అని తెలుసు మరియు మేము అనేక సార్లు విజయీగా అయ్యాము కనుక విజయీ ఆత్మలకు విజయం అనేది 100% నిశ్చితమై ఉంటుంది. ఈ నిశ్చయం యొక్క నషాయే బాబా యొక్క కోటానుకోట్ల సహాయానికి అధికారిగా చేస్తుంది. ఎక్కడ ధైర్యం ద్వారా సర్వశక్తివంతుడైన బాబా యొక్క సహాయం ఉంటుందో అక్కడ అసంభవాన్ని కూడా సంభవం చేయటం, మాయకి, విశ్వానికి ప్రతిజ్ఞ చేయటం ఏమీ గొప్ప విషయం కాదు. ఇలా భావిస్తున్నారు కదా? బాప్‌దాదా ఇదే ఫలితం చూస్తున్నారు - ఆది నుండి ఇప్పటివరకు ప్రతి ఒక్క బిడ్డ ధైర్యం ఆధారంగా సహాయానికి పాత్రులు

Created by Universal Document Converter

అయ్యి ఎంత వరకు పురుషార్థి అయ్యి ముందుకి వెళ్తున్నారు మరియు ఎంత వరకు చేరుకున్నారు అని. ఏమి చూసారు? బాబా యొక్క సహాయం అంటే దాత యొక్క దానం మరియు వరదాత ఇచ్చే వరదానాలు సాగరం  సమానంగా ఉన్నాయి కానీ సాగరుని నుండి తీసుకుని కొంతమంది పిల్లలు సాగరుని సమానంగా నిండుగా అయ్యి ఇతరులని కూడా తయారుచేస్తున్నారు మరియు కొంతమంది పిల్లలు సహాయం యొక్క విధిని తెలుసుకోకుండా, సహాయం తీసుకోవడానికి బదులు స్వయమే శ్రమిస్తూ  అప్పుడప్పుడు తీవ్రపురుషార్థం, అప్పుడప్పుడు బలహీనం యొక్క ఆటలో అలజడి అవుతూ ఉన్నారు మరియు కొంతమంది పిల్లలు అప్పుడప్పుడు సహాయం పొందుతున్నారు మరియు అప్పుడప్పుడు శ్రమిస్తున్నారు. చాలా సమయం సహాయం తీసుకుంటున్నారు కానీ అక్కడక్కడ నిర్లక్ష్యం కారణంగా సహాయం యొక్క విధిని సమయం వచ్చేసరికి మర్చిపోతున్నారు మరియు ధైర్యం పెట్టుకోవడానికి బదులు సోమరితనంతో సహాయం యొక్క విధిని మర్చిపోతున్నారు మరియు ధైర్యం పెట్టుకోవటానికి బదులు సోమరితనంతో, మేము సదా పాత్రులమే,బాబా మాకు సహాయం చేయకపోతే ఎవరికి సహాయం చేస్తారు, సహాయం చేయటానికి బాబా బంధీ అయ్యి ఉన్నారు ఇలా అభిమానంలోకి వచ్చేస్తున్నారు.ఈ అభిమానం వలన  ధైర్యం ద్వారా సహాయం పొందాలనే విధిని మర్చిపోతున్నారు, సోమరితనం యొక్క అభిమానం మరియు స్వయంపై ధ్యాస పెట్టుకోవటంలో కూడా అభిమానం అనేది  సహాయం నుంచి వంచితులుగా చేస్తున్నాయి. ఇప్పుడు చాలా యోగం చేసాము, జ్ఞానీఆత్మగా కూడా అయిపోయాము,యోగీఆత్మగా కూడా అయిపోయాము, చాలా ప్రసిద్ధమైన సేవాధారిగా కూడా  అయిపోయాము, సేవాకేంద్రం యొక్క ఇన్‌చార్జ్‌గా కూడా అయిపోయాము, సేవా రాజధాని కూడా తయారైపోయింది, ప్రకృతి కూడా సేవాయోగ్యంగా అయిపోయింది, విశ్రాంతిగా జీవితం గుడుపుతున్నాము అని అనుకుంటున్నారు. ఇదే ధ్యాస పెట్టుకోవటంలో సోరితనంలోకి రావటం. అందువలనే ఎంత వరకు జీవించి ఉంటామో అంత వరకు చదువు మరియు సంపూర్ణంగా అయ్యే ధ్యాస, బేహద్ వైరాగ్యవృత్తి యొక్క ధ్యాసను మర్చిపోతున్నారు. బ్రహ్మాబాబాను చూసారు కదా, అంతిమ సంపూర్ణ కర్మాతీతస్థితి కి చేరుకునేంత వరకు స్వయంపై, సేవపై, బేహద్ వైరాగ్యవృత్తిపై, విద్యార్థి జీవితంపై ధ్యాస పెట్టుకుని  నిమిత్తంగా అయ్యి చూపించారు. అందువలనే అది నుండి అంతిమం వరకు ధైర్యంతో ఉన్నారు మరియు ధైర్యం ఇప్పించడానికి నిమిత్తం అయ్యారు. కనుక బాబా యొక్క నెంబర్‌వన్ సహాయానికి పాత్రులుగా అయ్యి నెంబర్‌వన్ ప్రాప్తిని పొందారు. భవిష్యత్తు నిర్ణయం అయిపోయినప్పటికీ నిర్లక్ష్యంగా ఉండేవారు కాదు. సదా తన తీవ్రపురుషార్థం యొక్క అనుభవాన్ని అంతిమం వరకు వినిపించేవారు. సహాయసాగరంలో ఎంతగా లీనమయ్యారంటే ఇప్పుడు కూడా బాబా సమానంగా ప్రతి బిడ్డకు అవ్యక్తరూపంలో కూడా సహాయకారి అవుతున్నారు.దీనినే ఒక అడుగు ధైర్యానికి కోటానుకోట్ల సహాయానికి పాత్రులు అవ్వడం అంటారు.

బాప్‌దాదా చూస్తున్నారు – కొంతమంది పిల్లలు సహాయానికి పాత్రులుగా అయ్యి కూడా సహాయం నుండి ఎందుకు వంచితం అవుతున్నారు? అని.దీనికి కారణం చెప్పాను కదా,  ధైర్యం యొక్క విధిని మర్చిపోయిన కారణంగా అభిమానం అంటే  సోమరితనం మరియు స్వయం పై ధ్యాస యొక్క లోపం ఉంది. విధి లేకపోతే వరదానం నుండి వంచితులైపోతారు.సాగరుని కి పిల్లలుగా ఉంటూ కూడా చిన్న చిన్న చిన్న చెరువులుగా అయిపోతున్నారు. ఎలా అయితే చెరువులో

Created by Universal Document Converter

నీరు నిలవ ఉండిపోతుందో అదేవిధంగా పురుషార్థం మధ్యలో ఆగిపోతున్నారు. అందువలనే అప్పుడప్పుడు శ్రమలో, అప్పుడప్పుడు మజాలో ఉంటున్నారు. ఈరోజు చూస్తే చాలా ఆనందంగా ఉంటున్నారు మరియు రేపు చిన్నరాయి కారణంగా దానిని తొలగించుకోవడంలో శ్రమ చేస్తున్నారు. అది పర్వతం కూడా కాదు కానీ చిన్నరాయి. మహావీరులు, పాండవసేన కానీ చిన్నరాయిని పెద్ద పర్వతంగా చేసేసుకుంటున్నారు. ఆ శ్రమలో ఉండిపోతున్నారు. మరలా చాలా నవ్విస్తున్నారు. ఎవరైనా ఒకవేళ వారికి ఇది చిన్నరాయేకదా అని అంటే వారు నవ్వువచ్చే విషయం ఏమి చెప్తున్నారు? మీకేమి తెలుసు, మీ దగ్గరికి వస్తే తెలుస్తుంది అంటారు. శివబాబాని కూడా నీవు నిరాకారుడుని నీకు కూడా ఏమి తెలుసు అంటారు. దాదీలను కూడా మీరు దాదీగా అయిపోయారు మీకేమి తెలుసు అని అంటారు. బ్రహ్మబాబాని నీకైతే బాబా యొక్క లిఫ్ట్ (సహాయం) ఉంది. నీకేం తెలుసు అంటారు. చాలా మంచి మంచి విషయాలు చెప్తారు కానీ దీనికి కారణం – చిన్న పొరపాటు. ధైర్యం ఉన్న పిల్లలకు భగవంతుడు సహాయం చేస్తారు – అనే ఈ రహస్యాన్ని మర్చిపోతున్నారు. ఇది కూడా డ్రామా యొక్క కర్మలగుహ్యగతి. ధైర్యం ఉన్న పిల్లలకే భగవంతుడు సహాయం చేస్తారు అనే ఈ విధి, విధానం కనుక లేకపోతే అందరూ విశ్వం యొక్క మొదటిరాజు అయిపోయేవారు. ఒకే సమయంలో అందరూ సింహాసనంపై కూర్చుంటారా? నెంబర్‌వన్‌గా అయ్యే విధానం ఈ విధి కారణంగానే తయారయ్యింది. లేకపోతే కనుక అందరూ బ్రహ్మనే ఎందుకు మొదటి నెంబర్‌గా చేసావు, మేము కూడా అయ్యేవారము కదా? అని అందరు శివబాబాని నిందించేవారు. అందువలనే ఈ ఈశ్వరీయ విధానం డ్రామానుసారంగా తయారయ్యి ఉంది. ఒక అడుగు ధైర్యానికి కోటానుకోట్ల సహాయం అనే విధానం నిమిత్త మాత్రంగా నిర్ణయించబడి ఉంది. బాబా సహాయసాగరుడు అయినప్పటికీ కూడా ఈ విధానం యొక్క విధి డ్రామానుసారంగా నిర్ణయించబడింది. ఎంతగా కావాలంటే అంతగా ధైర్యం పెట్టుకోండి మరియు సహాయం తీసుకోండి. దీనిలో లోటు చేయటంలేదు. ఒక సంవత్సరం పిల్లవాడైనా, 5 సం॥ల పిల్లవాడైనా, సమర్పణ అయిన వారికైనా, కుటుంబంలో ఉండేవారికైనా అధికారం సమానం. కానీ విధి ద్వారా ప్రాప్తి ఉంటుంది కనుక ఈశ్వరీయ విధానం అర్థమైంది కదా?

ధైర్యం అయితే చాలా బాగా పెట్టుకున్నారు. ధైర్యం వలనే ఇక్కడి వరకు కూడా చేరుకున్నారు కదా! బాబా వారిగా అయ్యారంటే కూడా ధైర్యం ద్వారానే అయ్యారు కదా! సదా ధైర్యమనే విధి ద్వారా సహాయానికి పాత్రులుగా అయ్యి నడవటం మరియు అప్పుడప్పుడు విధి ద్వారా నడిచి సిద్ధిని పొందటంలో తేడా వచ్చేస్తుంది. సదా ప్రతి అడుగులో ధైర్యం ద్వారా సహాయానికి పాత్రులుగా అయ్యి నెంబర్‌వన్ అయ్యే లక్ష్యాన్ని పొందండి. నెంబర్‌వన్ అయితే బ్రహ్మ ఒక్కరే అవుతారు కానీ మొదటి డివిజన్‌లో అయితే చాలా సంఖ్య ఉంటుంది. అందువలనే నెంబర్‌వన్ అని అంటున్నారు. అర్థమైందా! మొదటి డివిజన్‌లోకి అయితే వస్తారు కదా? దీనినే నెంబర్‌వర్‌లోకి రావటం అంటారు. పిల్లల సోమరితనం యొక్క లీల గురించి తర్వాత ఎప్పుడైనా చెప్తాను. చాలా మంచి లీల చేస్తున్నారు, బాప్‌దాదా సదా పిల్లల యొక్క లీలలను చూస్తూ ఉంటారు. అప్పుడప్పుడు తీవ్రపురుషార్థం యొక్క లీలను చూస్తున్నారు మరియు అప్పుడప్పుడు సోమరితనం యొక్క లీలను కూడా చూస్తున్నారు.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న ధైర్యవంతులైన పిల్లలకు, సదా బాబా యొక్క సహాయం పొందే పాత్రులైన ఆత్మలకు, సదా విధానాన్ని తెలుసుకుని విధి ద్వారా సిద్ధి పొందే శ్రేష్ఠాత్మలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా అంతిమం వరకు చదువు మరియు పురుషార్థం యొక్క విధిలో నడిచే శ్రేష్ఠ, మహాన్, బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బేహద్ వైరాగియే సత్యమైన రాజఋషి.....27-11-87

ఋషికుమారీ,కుమారులకు బ్రహ్మాబాబా సమానంగా రాజఋషి స్థితి యొక్క గుర్తులు చెప్తూ సర్వ సహయోగి అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా రాజఋషుల సభను చూస్తున్నారు. కల్పమంతటిలో రాజులసభ అనేకసార్లు జరుగుతుంది కానీ ఈ రాజఋషుల సభ ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. మీరు రాజు కూడా మరియు ఋషి కూడా. ఈ విశేషత ఈ సమయం యొక్క ఈ సభకే ఉంది. ఒక వైపు రాజ్యాధికారి అంటే సర్వ ప్రాప్తులకు అధికారి మరియు రెండవవైపు బేహద్ వైరాగ్యవృత్తి కలిగినవారు. ఒక వైపు సర్వప్రాప్తుల అధికారం యొక్క నషా మరియు రెండవవైపు బేహద్ వైరాగ్యం అలౌకిక నషా. ఎంత శ్రేష్ఠ భాగ్యమో అంత శ్రేష్ఠ త్యాగం. రెండింటి సమానత ఉండాలి. వీరినే రాజఋషి అంటారు. ఈ విధమైన రాజఋషి పిల్లల యొక్క సమానత చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే అధికారిస్థితి యొక్క సంతోషం మరియు ఇప్పుడిప్పుడే బేహద్ వైరాగ్యం వృత్తి యొక్క సంతోషం, ఈ అభ్యాసంలో ఎంతవరకు స్థితులవ్వగల్గుతున్నారు అంటే రెండు స్థితుల సమానత యొక్క అభ్యాసం ఎంతవరకు చేస్తున్నారు అనేది పరిశీలిస్తున్నారు. పిల్లలందరూ నెంబర్‌వారీ అభ్యాసులే కానీ సమయం యొక్క సమీపతననుసరించి ఈ రెండింటి అభ్యాసాన్ని మరింతగా పెంచుకుంటూ వెళ్ళండి. బేహద్ వైరాగ్యం అంటే వైరాగ్యం అంటే అన్నింటి నుండి తొలగిపోవటం కాదు కానీ సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ కూడా హద్దు యొక్క ఆకర్షణ మనస్సుని లేదా బుద్ధిని ఆకర్షితం చేయకూడదు. బేహద్ అంటే సంపూర్ణ సంపన్న ఆత్మలు మరియు బాబా సమానంగా సదా కర్మేంద్రియాల యొక్క రాజ్యాధికారి. సూక్ష్మశకులైన మనస్సు, బుద్ధి సంస్కారాలకు కూడా అధికారులు. సంకల్పమాత్రంగా కూడా అధీనత ఉండకూడదు. వారినే రాజఋషి అంటే బేహద్‌వైరాగ్యవృత్తి కలిగిన వారు అని అంటారు. ఈ పాత దేహం లేదా దేహం యొక్క పాత ప్రపంచం లేదా వ్యక్తభావం లేదా వైభవాలు - ఈ అన్ని ఆకర్షణలతో సదా మరియు సహజంగా దూరంగా ఉండేవారు.

ఎలా అయితే విజ్ఞానశక్తి భూమి యొక్క ఆకర్షణకు అతీతంగా తీసుకువెళ్తుందో అదేవిధంగా శాంతిశక్తి ఈ అన్ని హద్దు యొక్క ఆకర్షణలకు దూరంగా తీసుకువెళ్తుంది. దీనినే సంపూర్ణ సంపన్న బాబా సమాన స్థితి అని అంటారు. ఈ స్థితి యొక్క అభ్యాసిగా అయ్యారా? స్థూలకర్మేంద్రియాల విషయం అయితే స్థూలమైనది. ఈ కర్మేంద్రియజీత్‌గా అవ్వటం సహజమే కానీ మనస్సు,బుద్ధి, సంస్కారాలైన సూక్ష్మశక్తులపై విజయీ అవ్వాలి, ఇది సూక్ష్మ అభ్యాసం. ఏ సమయంలో ఏ సంకల్పం చేయాలో అదే సంకల్పం చేయాలి, ఏ సమయంలో ఏ సంస్కారం ప్రత్యక్షం చేయాలో అదే

Created by Universal Document Converter